క్లుప్తంగా

హెల్మెట్ తప్పకుండా ధరించాలి



పెద్దకొడప్‌గల్(జుక్కల్): ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పకుండా ధరించాలని ఏఎస్సై రాములు సూచించారు. గురువారం బేగంపూర్ చౌరస్తాలో వాహనాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా ఏఎస్సై రాములు మాట్లాడుతూ.. వాహనదారులు ప్రతి ఒక్కరు లైసెన్స్, ఆర్సీ, ఇన్సూరెన్స్‌కు సంబంధించి ధ్రువపత్రాలు తమ వద్ద ఉంచుకోవాలన్నారు. అతి వేగంగా వాహనాలు నడపడం ప్రమాదకరమని సూచించారు. పోలీస్ సిబ్బంది అంజి, రవి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటుకు వినతి

కామారెడ్డి అర్బన్: జిల్లాలో రాష్ట్రస్థాయి పాఠశాలల వైజ్ఞానిక ప్రదర్శన ఏర్పాటు చేయడానికి హైదరాబాద్‌లో ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్‌అలీని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులతో కలిసి గురువారం వినతి పత్రం అందజేసినట్లు ప్రైమరీ స్కూల్ హెడ్‌మాస్టర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పందిరి రాజేష్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా సైన్స్ అధికారి ఎం.సిద్ధిరాంరెడ్డి, పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పుట్ట శ్రీనివాస్‌రెడ్డి, ఇతర యూనియన్ల నాయకులు పి.ప్రవీణ్‌కుమార్, యశ్వంత్‌రావు, బషీర్, యాదయ్య, ప్రతాప్‌రెడ్డి, రాములు, హన్మంత్‌రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పేర్కొన్నారు.

శనగపచ్చ పురుగుపై అవగాహన



దోమకొండ: కంది పంటలో శనగపచ్చ పురుగుపై గురువారం వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించిన మండల వ్యవసాయాధికారి మణిదీపిక, మండల వ్యవసాయ విస్తర్ణాధికారి కృష్ణారెడ్డి రైతులకు పలు సూచనలు చేశారు. శనపచ్చ పురుగు ఉధృతంగా ఉన్నప్పుడు లింగాకర్షక బుట్టలు పెట్టుకోవడం, 150 మిల్లీ లీటర్ల క్లొరాంత్రనిప్రోల్ స్ప్రే చేయడం చేయాలన్నారు. అనంతరం మామిడి తోటలను పరిశీలించారు. మాజీ సర్పంచ్ నల్లవు శ్రీనివాస్, రైతులు ఉన్నారు.

ఫిషరీష్ ఫుడ్ ఫెస్టివల్‌ను విజయవంతం చేయాలి

కామారెడ్డి అర్బన్: రాష్ట్ర మత్స్య పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ ఐమాక్స్ థియేటర్(ట్యాంక్‌బండ్) ప్రక్కన ఈ నెల 24 వరకు నిర్వహించే ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌ను సందర్శించి విజయవంతం చేయాలని జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు గాధం సత్యనారాయణ కోరారు. ఫిష్ ఫుడ్ ఫెస్టివల్‌లో రకరకాల చేపల వంటల స్టాళ్లు ఏర్పాటు చేశారన్నారు. మత్స్యకారుల జీవన స్థితిగతులపై సాంస్కృతిక కార్యక్రమాలుంటాయన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ



లింగంపేట(ఎల్లారెడ్డి): మండలంలోని పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను గురువారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర నారాగౌడ్ చెక్కులు పంపిణీ చేశారు. ఆయా గ్రామాలకు చెందిన 9 మందికి రూ.1,77,000 చెక్కులను అందజేసినట్లు తెలిపారు. నాయకులు నగేష్, ఎల్లమయ్య, అశోక్, బైరయ్య, భాస్కర్‌గౌడ్, రమేశ్, సాయికుమార్, కాంత్‌రెడ్డి, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

అభినందనలు



కామారెడ్డి అర్బన్: డీఎస్సీ–2024 ద్వారా ఎంపికైన కొత్త ఉపాధ్యాయులకు వేతనాలను చెల్లించే విధంగా పారదర్శకంగా ఎంప్లాయి ఐడీలు జారీ చేసినందుకు డీటీవోకు పీఆర్‌టీయూ నాయకులు అభినందనలు తెలిపారు. గురువారం సాయంత్రం పీఆర్‌టీయూ నాయకులు డీటీవోను కలిశారు. పీఆర్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పి.శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మాణిక్యం, జి.గోవర్ధన్, జిల్లా అసోసియేట్ అధ్యక్షుడు నర్సారెడ్డి, సంతోష్‌కుమార్, శ్రీనివాస్, బసంత్‌రాజ్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

పంపిణీకి మోక్షం లభించేనా?

- గత ప్రభుత్వ హయాంలో రాజంపేటలో పూర్తయిన 'డబుల్' ఇళ్ల నిర్మాణాలు
- ఇప్పటికీ పంపిణీ చేయని వైనం
- ఇళ్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు



తలమడ్లలో..



రాజంపేటలో పూర్తయిన డబుల్ బెడ్ రూం ఇళ్ల చుట్టూ పెరిగిన పిచ్చి మొక్కలు

రాజంపేట: పేదోడి సొంత ఇంటి కల నెరవేరాలనే ఉద్దేశంతో గత తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణం చేపట్టి అర్హులైన పేద ప్రజలకు కేటాయిస్తోంది. రాజంపేట మండల కేంద్రంతో పాటు తలమడ్ల గ్రామంలో సుమారు 50 డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణానికి 2020, డిసెంబర్ నెలలో ప్రజాప్రతినిధులు, అధికారులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ నిర్మాణానికి రూ.2 కోట్ల 52 లక్షలను కేటాయించారు. కామారెడ్డి జిల్లా పరిధిలోని జంగంపల్లి, భిక్కనూర్, లింగాయిపలి, తిమ్మకపల్లి తదితర గ్రామాలలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు పూర్తయి కొన్ని ప్రాంతాలలో లబ్ధిదారులకు సైతం అందజేశారు. రాజంపేట మండల కేంద్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణ పనులు పూర్తయి పంపిణీకి సిద్ధంగా ఉన్నాయి. వీటిని ఎప్పుడు పంపిణీ చేస్తారోనని ఆశగా ఎదురు చూస్తున్నారు.

నాణ్యతా లోపంతో నిర్మాణాలు

తలమడ్ల గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూం ఇళ్లు నాసిరకంగా నిర్మించారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. తలమడ్ల గ్రామంలో పంపిణీకి ముందే ఇళ్ల తలుపులు, కిటికీల అద్దాలు ధ్వంసమైన దృశ్యాలు కనిపిస్తున్నాయి.

లబ్ధిదారులకు తప్పని నిరీక్షణ

రాజంపేట మండలంలో ఇళ్లు లేని లబ్ధిదారుల పరిస్థితి అగమ్యగోచరంగా మారింది. కామారెడ్డి నియోజకవర్గంలో బీజేపీ ఎమ్మెల్యే ఉండగా ప్రభుత్వం కాంగ్రెస్ ఉండటంతో డబుల్ బెడ్‌రూం ఇళ్ల పంపిణీ విషయంలో ఎక్కడ అన్యాయం జరుగుతుందోనని భయాందోళనకు గురవుతున్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు తమకు అనుకూలమైన వ్యక్తులను ఎంపిక చేస్తుందో లేక నిజమైన లబ్ధిదారులకు అందజేస్తుందో వేచి చూడాలి.



పగిలిన కిటికీల అద్దాలు



డబుల్ బెడ్‌రూం ఇళ్ల తలుపుల పరిస్థితి

కాంగ్రెస్ కండువా వేసుకోని వారికి పదవులివ్వొద్దు



రాస్తారోకో చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బాన్సువాడ: ఏ రోజు కూడా కాంగ్రెస్ పార్టీ కండువా వేసుకోని వాళ్లకు బీర్కూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పదవి ఇవ్వొద్దని గురువారం బీర్కూర్‌లో కాంగ్రెస్ నాయకులు రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమలాకర్‌రెడ్డి, పోగు నారాయణలు మాట్లాడుతూ.. కష్టకాలంలో పార్టీని నమ్ముకుని, పార్టీ బలోపేతానికి కృషి చేసిన పాత కాంగ్రెస్ నాయకులను విస్మరిస్తూ, ఇటీవల పదవుల కోసం బీఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారికి ఏఎంసీ చైర్మన్ పదవి ఇస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. గాంధీ భవన్ ముందు ధర్నా చేసేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. స్థానిక ఎమ్మెల్యే కాంగ్రెస్ కార్యకర్తలకు ఎలాంటి సంక్షేమ పథకాలు రాకుండా అడ్డుపడుతున్నారని విమర్శించారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి, పీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, ఎంపీ సురేష్ షెట్కార్‌లను కలిసి ఫిర్యాదు చేస్తామని అన్నారు. నాయకులు బస్వరాజ్, దివిటి శ్రీనివాస్‌యాదవ్, అబ్దుల్ అహ్మద్, ఇక్బాల్, అరిగె సాయిలు, గుమ్మ లక్ష్మణ్, సాయిలు, తోట నారాయణ, మొగులయ్య, వెంకటేశం, నాగరాజు, బ్రహ్మయ్య తదితరులున్నారు.

పశువైద్య శిబిరం



లింగంపేట(ఎల్లారెడ్డి): ఉరాయిపల్లిలో గురువారం పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించినట్లు వైద్యులు హనా జోనస్ తెలిపారు. కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ దేవేందర్‌రెడ్డి, వైద్యుడు రవికుమార్, కిరణ్, రవి, సూపర్‌వైజర్ కృష్ణ, గోపాలమిత్రలు ఎజాస్, రమేశ్, మల్లేశ్, వెంకట్, పశుపోషకులు, రైతులు పాల్గొన్నారు.

వడ్లం గ్రామంలో..



పెద్దకొడప్‌గల్(జుక్కల్): వడ్లం గ్రామంలో గురువారం వైద్యులు మణి కుమార్ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. కార్యక్రమంలో వైద్యులు జైపాల్ సింగ్, మహేశ్ నాయక్, బస్వరాజ్, గ్రామ పెద్దలు శమప్ప పటేల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు చెకుముకి టాలెంట్ టెస్ట్



జిల్లాస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేస్తున్న ఎంఈవో, టీచర్లు



లింగంపేట బాలుర ఉన్నత పాఠశాలలో పరీక్ష నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు



భిక్కనూరు మండల విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేస్తున్న నోడల్ అధికారి శ్రీనాథ్

సాక్షి నెట్‌వర్క్:విద్యార్థుల్లో ప్రతిభను గుర్తించేందుకు జనవిజ్ఞాన వేదిక, విద్యా శాఖ ఆధ్వర్యంలో గురువారం జిల్లా వ్యాప్తంగా పలు పాఠశాలల్లో చెకుముకి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించారు.గెలుపొందిన విద్యార్థులకు స్థానిక విద్యా శాఖ అధికారుల చేతుల మీదుగా బహుమతులు, ప్రశంసా పత్రాలు అందించారు. అలాగే జిల్లా స్థాయిలో ఈ నెల 28న నిర్వహించనున్న చెక్‌ముకి సైన్స్ టాలెంట్ పరీక్షకు వివిధ పాఠశాలల నుంచి పలువురు విద్యార్థులు ఎంపికయ్యారు. అంతకుముందుకు టాలెంట్ టెస్ట్‌కు సంబంధించిన ప్రశ్నాపత్రాలను ఉపాధ్యాయులతో కలిసి ఎంఈవోలు విడుదల చేశారు.



ఎల్లారెడ్డి జెడ్పీ ఉన్నత పాఠశాలలో ప్రశ్నాపత్రాలను విడుదల చేస్తున్న ఎంఈవో వెంకటేశం



సదాశివనగర్ మోడల్ స్కూల్‌లో..

మురికి కాలువ శుభ్రం



కామారెడ్డి అర్బన్: ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ సూచన మేరకు పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం ఇందుప్రియ గురువారం పట్టణంలోని 4, 37 వార్డులలో దళితవాడ, కొత్త బస్టాండ్ ప్రాంతాలను సందర్శించి మురికి కాల్వలను శుభ్రం చేయించారు. చలికాలం ప్రారంభమైనందున సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉందని అందుకు తగిన విధంగా ప్రతి ఒక్కరూ రోడ్లపై చెత్తవేయకుండా, మురికినీరు నిలువ ఉండకుండా చర్యలు తీసుకొని సహకరించాలన్నారు. ఇన్‌చార్జి కమిషనర్ వేణు, వార్డు కౌన్సిలర్ పి.మమత, శివకృష్ణమూర్తి, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలపై ఫిర్యాదు చేసినా చర్యలు శూన్యం



ఖాళీ కుర్చీకి వినతి పత్రం అందజేస్తున్న నేతలు

కామారెడ్డి అర్బన్: నిబంధనలకు విరుద్ధంగా అధిక ఫీజులు వసూలు చేస్తూ నడుపుతున్న ఓ ప్రైవేటు పాఠశాలపై ఫిర్యాదు చేసినా ఎంఈవో ఎల్లయ్య చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తూ భారతీయ విద్యార్థి మోర్చా ఆధ్వర్యంలో గురువారం నిరసన తెలిపారు. ఎంఈవో కార్యాలయంలో లేకపోవడంతో ఆయన గదిలో కుర్చీకి వినతి పత్రం అందజేశారు. పాఠశాలకు ఆటస్థలం, సరైన మరుగుదొడ్లు, తరగతి గదులు లేకున్నా పరిమితికి మించి విద్యార్థులను చేర్చుకున్నారని భారతీయ విద్యార్థి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జీవీఎం విఠల్ ఆరోపించారు. భారతీయ విద్యార్థి మోర్చా జిల్లా ఇంచార్జి పి.బుల్లెట్, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, నాయకులు అర్బాస్ ఖాన్, వంశీ పాల్గొన్నారు.

స.హ. చట్టం ద్వారా అన్ని వివరాలు పొందొచ్చు



ఎల్లారెడ్డిరూరల్: సమాచార హక్కు చట్టం ద్వారా అన్ని వివరాలను పొందవచ్చని స.హ.చట్టం పరిరక్షణ కమిటీ రాష్ట్ర డైరెక్టర్ సలీం అన్నారు. గురువారం ఎల్లారెడ్డి మోడల్ స్కూల్‌లో స.హ.చట్టంపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు ఎలాంటి వివరాలనైనా సరే సమాచార హక్కు చట్టం ద్వారా పొందవచ్చని సూచించారు. ప్రిన్సిపల్ గాంధీ, వైస్ ప్రిన్సిపల్ జహంగీర్, లింగమయ్య తదితరులున్నారు.

సంక్షిప్తం

కొనసాగుతున్న క్రషింగ్

సదాశివనగర్(ఎల్లారెడ్డి): మండలంలోని అడ్లూర్‌ఎల్లారెడ్డి గాయత్రి షుగర్స్ ఫ్యాక్టరీలో చెరుకు క్రషింగ్ కొనసాగుతుంది. బుధవారం నాటికి 24వేల 678 టన్నుల క్రషింగ్ జరిగినట్లు ఫ్యాక్టరీ వైస్ ప్రెసిడెంట్ వేణుగోపాల్ రావు తెలిపారు. పర్మిట్ల ఆధారంగా చెరుకును గానుగకు తరలిస్తున్నట్లు తెలిపారు.

ధర్మసమాజ్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక



సదాశివనగర్(ఎల్లారెడ్డి): ఉత్తునూర్, తిర్మన్‌పల్లి గ్రామాల్లో ధర్మసమాజ్ పార్టీ నూతన కమిటీలను ఎన్నుకున్నట్లు ఆ పార్టీ సమన్వయకర్త రాజు సూచించారు. తిర్మన్‌పల్లిలో అధ్యక్షుడిగా మద్దూరి నరేశ్, ఉపాధ్యక్షుడిగా రాజయ్య, కార్యదర్శిగా రవి, ప్రధాన కార్యదర్శిగా సత్యం, కోశాధికారిగా క్రాంతి, గౌరవ అధ్యక్షులుగా బాబు, తదితరులను ఎన్నుకున్నారు.

రామ్ మందిర్‌లో సాముహిక హనుమాన్ చాలీసా పారాయణం

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని రామందిర్‌లో గురువారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో సామూహిక హనుమాన్ చాలీసా కార్యక్రమం నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు, విశ్వహిందూ పరిషత్ బజరంగ్ దళ్ కమిటీ సభ్యులు, పురప్రముఖులు, హనుమాన్ భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హుతాత్మ దివస్

పిట్లం(జుక్కల్): మండల కేంద్రంలోని రామందిర్‌లో వీహెచ్‌పీ, బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో కార్యకర్తలు హుతాత్మ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అయోధ్య రాముడి మందిర నిర్మాణం కోసం చేసిన పోరాటంలో అమరులైన వీరుల సంస్మరణ దినోత్సవాలను పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.

పంటల సాగులో మెలకువలు పాటించాలి



ఎర్రాపహాడ్‌లో మొక్కజొన్న పంటను పరిశీలిస్తున్న విద్యార్థులు

తాడ్వాయి(ఎల్లారెడ్డి): రైతులు పంటలు పండించేటప్పుడు మెలకువలు పాటించాలని అగ్రికల్చరల్ ట్రైనింగ్ విద్యార్థులు అన్నారు. ఎర్రాపహాడ్ శివారులో గురువారం ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ విశ్వవిద్యాలయం విద్యార్థులు క్షేత్రస్థాయిలో పంటలను సందర్శించారు. పంటలను వేసుకునే ముందు విత్తనాల రకాలు, మోతాదు, విత్తన శుద్ధి తదితర విషయాలపై సమగ్రంగా తెలుసుకోవాలన్నారు. తీసుకోవాలన్నారు. అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడొద్దని సూచించారు. శాస్త్రవేత్తలు అనిల్, రేవంత్, విద్యార్థులు, రైతులు పాల్గొన్నారు.

ఏకపక్ష నియామకం సరైంది కాదు



మాట్లాడుతున్న జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్

కామారెడ్డి టౌన్: మున్నూరుకాపు సంఘం సీనియర్ సిటిజన్ అధ్యక్షుడిగా అన్నాల గంగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శిగా నర్సింలులను రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవన్న నియమిస్తూ ప్రకటించడం సరైంది కాదని మున్నూరు కాపు సంఘం జిల్లా అధ్యక్షుడు ఆకుల శ్రీనివాస్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడారు. జిల్లా సభ్యులకు ఎలాంటి సమాచారం లేకుండా ఏకపక్షంగా నియామక ప్రకటన చేయడాన్ని జిల్లా సంఘం తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. తక్షణమే ఈ రెండు నియామకాల నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతినిధులు పెట్టిగాడి అంజయ్య, వెంకట్, నర్సింలు, పెంటయ్య, బొజ్జ రవీందర్, రమేష్, వెంకట్రాజం పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నివాసంలో కుటుంబ సర్వే



ఎమ్మెల్యే నివాసంలో సర్వే చేస్తున్న అధికారులు



సర్వే వివరాల నమోదును పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి తిరుమల ప్రసాద్

కామారెడ్డి క్రైం: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వేలో భాగంగా గురువారం కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి నివాసంలో సర్వే చేపట్టారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్యుమరేటర్‌తో పాటు సిబ్బంది ఎమ్మెల్యే కుటుంబం వివరాలను సేకరించారు. ప్రభుత్వం సూచించిన విధంగా ఎమ్మెల్యే కుటుంబ వివరాలను సేకరించామని అదనపు కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్ వేణు గోపాల్, ఎన్యుమరేటర్, సిబ్బంది పాల్గొన్నారు.

సర్వే వివరాలు పక్కాగా నమోదు చేయాలి

కామారెడ్డి రూరల్: సర్వే వివరాలు తప్పులు లేకుండా పక్కాగా నమోదు చేయాలని కామారెడ్డి మండల ప్రత్యేకాధికారి, జిల్లా వ్యవసాయాధికారి తిరుమలప్రసాద్ అన్నారు. గురువారం కామారెడ్డి మండల ప్రజా పరిషత్ కార్యాలయాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా సమగ్ర కుటుంబ సర్వే డాటా ఎంట్రీ తీరును పరిశీలించారు. ఎలాంటి తప్పులు లేకుండా ఒకటికి, రెండు సార్లు పరిశీలించి నమోదు చేయాలని ఆపరేటర్లకు సూచించారు. ఎంపీడీవో నాగవర్ధన్, ఎంపీవో హెప్సిబా రాణి, డాటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

ముదిరాజ్‌లకు సభ్యత్వం కల్పించాలి



లింగంపేటలో జెండా ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు అశోక్



భిక్కనూరులో..

లింగంపేట(ఎల్లారెడ్డి): ముదిరాజులే అసలైన మత్స్యకారులని, ప్రతి ముదిరాజ్‌కు మత్స్య సహకార సంఘాల్లో సభ్యత్వం కల్పించాలని లింగంపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు దూరిశెట్టి అశోక్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన లింగంపేట మండల కేంద్రంలోని పెద్దమ్మ ఆలయం వద్ద ముదిరాజ్ జెండా ఆవిష్కరించి ఆయన మాట్లాడారు. అనంతరం మండలంలోని సురాయిపల్లి, బోనాల్, పొల్కంపేట, కన్నాపూర్, ఎక్కపల్లి, శెట్పల్లిసంగారెడ్డి, భవానిపేట, పోతాయిపల్లి, తదితర గ్రామాల్లో జెండాలు ఆవిష్కరించారు.

భిక్కనూరు: మండల కేంద్రంలోని పెద్దమ్మ కల్యాణమండపంలో ముదిరాజుల జెండా పండగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముదిరాజు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్ మాట్లాడుతూ.. ప్రతి చెరువు, కుంటల్లో చేపలు పట్టుకునేందుకు ముదిరాజులకు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు.

కామారెడ్డి అర్బన్: ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం సందర్భంగా గురువారం పట్టణ పరిధిలోని లింగాపూర్‌లో ముదిరాజ్ జెండాను ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పున్న రాజేశ్వర్ ఆవిష్కరించారు. ముదిరాజ్‌లకు మత్స్య సహకార సంఘాల్లో సభ్యత్వం కల్పించాలని కోరారు. నాయకులు గజ్జల భిక్షపతి, మహేష్ పాల్గొన్నారు.

మాల మహానాడు డివిజన్ అడ్‌హాక్ కమిటీ ఎన్నిక

బాన్సువాడ: మాల మహానాడు డివిజన్ అడ్‌హాక్ కమిటీని గురువారం ఎన్నుకున్నారు. డివిజన్ గౌరవ అధ్యక్షులుగా నర్రె నర్సింలు, అధ్యక్షుడిగా మల్లూరి సాయిలు, ఉపాధ్యక్షులుగా మొగులయ్య, సాయిలు, ప్రధాన కార్యదర్శిగా గొడి నర్సింలు, సహాయ కార్యదర్శులుగా గంగాధర్, పరశురాం, సోషల్ మీడియా డివిజన్ కార్యదర్శిగా మన్నె చిన్న సాయిలు, కోశాధికారిగా బేగరి సాయిలు, సలహాదారులుగా చెర్ల గంగారం, చింతల గంగాధర్, పీరాజీలను ఎన్నుకున్నారు. డివిజన్ అధ్యక్షుడు మల్లూరి సాయిలు మాట్లాడుతూ.. ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు చెన్నయ్య ఆదేశాల మేరకు డివిజన్ కమిటీని నియమించినట్లు తెలిపారు.

మద్నూర్ మాల సంఘం కమిటీ ..

మద్నూర్(జుక్కల్): మండల కేంద్రంలోని బుద్ధ విహార్ కేంద్రంలో గురువారం మద్నూర్ మండల మాల సంఘం నూతన కమిటీ నియోజకవర్గ అధ్యక్షుడు వాగ్మారే అర్జున్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మాల సంఘం మండల అధ్యక్షుడిగా కాట్‌మోడే ఆకాష్, ప్రధాన కార్యదర్శిగా సుభాష్, ఉపాధ్యక్షులుగా శ్రవణ్, ఉదయ్, జయవర్ధన్, కోశాధికారి కాంబ్లె పవన్, జాయింట్ సెక్రటరీ శంకర్, కరణ్, సంజీవ్ బెతే, కార్యనిర్వహణ కార్యదర్శి రమేష్, గౌతమ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

సింహగర్జనను విజయవంతం చేయండి

బాన్సువాడ రూరల్: ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా డిసెంబర్ 1న హైదరాబాద్‌లోని పెరేడ్ గ్రౌండ్‌లో జరిగే మాలల సింహగర్జనను విజయవంతం చేయాలని మాలమహానాడు బాన్సువాడ డివిజన్ నాయకులు మన్నె చిన్న సాయిలు కోరారు. గురువారం బోర్లం గ్రామంలో మాలసంఘం సభ్యులతో ఆయన మాట్లాడారు. బోర్లం గ్రామ మాల సంఘం అధ్యక్షులు కొత్తపల్లి సాయిలు, బేగరి సాయిలు, మన్నె రమేష్, తదితరులు పాల్గొన్నారు.

షరతులు విధించకుండా జీవన భృతి ఇవ్వాలి



ర్యాలీ నిర్వహిస్తున్న బీడీ కార్మికులు

బాన్సువాడ: ఎలాంటి షరతులు విధించకుండా బీడీ కార్మికులకు జీవన భృతి ఇవ్వాలని బీఎల్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు సిద్ధరాములు అన్నారు. గురువారం బాన్సువాడలో బీఎల్‌టీయూ, ఏఐఎస్‌టీయూల ఆధ్వర్యంలో బీడీ కార్మికులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడుస్తున్నా బీడీ కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని, గత ప్రభుత్వ హయాంలో బీడీ కార్మికుల పీఎఫ్‌కు 2014 కటాఫ్ తేదీని ప్రకటించిందని, ఆ సంవత్సరాన్ని తొలగించి ఎలాంటి షరతులు లేకుండా బీడీ కార్మికులకు జీవన భృతి రూ.4016ను ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయం అధికారికి వినతి పత్రం అందజేశారు. నాయకులు ఎల్లయ్య, అంజనేయులు, సైదయ్య, గంగాధర్, అనసూయ, లింగం, వెంకటలక్ష్మి ఉన్నారు.